REG No. M. 2185 REG No N45

The First Telgu Bi-weekly in Andhra Desa, The only Telugu News Paper for
H E H The Nizam's Dominions,

గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపఁబడును.

హైదరాబాదు—దక్కను

GOLKONDA PATRIKA. HYDERABAD Dn.

సంపుటము ४} ప్రమోదూతనామ సంవత్సర ఆషాఢ బ॥ ౧౨ బుధవారము 23-7-30 సంచిక ౫౭

విద్యార్థుల విద్యుక్త ధర్మము

పండిత మాలవ్యాగారి ప్రబోధము

విద్యార్థులే హైందవ సామ్రాజ్య ముద్ధరింపవలసి యుందురు «నా దేశము నా సహోదరులే పరిపాలించుట నాకిష్టము.»

ఖద్దరు ధరించుటయే స్వరాజ్యాగమనమునకు మూలకారణము ఖద్దరు ధరించనివాడు జననీ జనక భాతృహంతకుడు కనుక ఖద్దరు నేడే ధరించుడు విదేశవస్త్రముల బహిష్కరించుడు

పండిత మదనమోహన మాలవ్యాగారు కాశీ విశ్వ విద్యాలయ భవనమున అయిదువేల విద్యార్థుల యెదుట నిదిగువ గంభీరోపన్యాసము గావించిరి—

మీరు విద్యావిషయమున గాని రాజకీయ విషయముల లోగాని మీ పక్షమే సంపూర్ణముగా నుండుట తగదు. ఇక ముందు మీరే యీ హైందవ సామ్రాజ్య ముద్ధరింపవలసి యుందురు. కాన విద్యావిషయమునను రాజకీయ పరిస్థితుల యందును సమానభావము వహించుటయే మీకు యుక్తమైనది. దేశసేవ చేయుటకై కదా అనేక సహస్ర మహానుభావులు సంకెలలో దగుల్కొని బాధలొందుచుండిరి అమెరికా దేశమును, జర్మనీ, ఫ్రాన్సు, జపాను వేయేల తక్కిన దేశములన్నియు స్వదేశీయులే పరిపాలించుచున్నారు హిందూదేశమునో? అనేక సహస్ర యోజనముల దూరమునున్న ఆంగ్లేయులు పరిపాలించుచుండిరి దేశమును నా సహోదరులే పరిపాలించుట నాకిష్టము ఈవిషయమై మీ అభిప్రాయమును చిన్నమాట విదేశీయులతో పోరాడుటకు మనకిప్పుడాయుధములులేవు విమానములులేవు రాట్నమే మన ప్రధానాయుధము ఖద్దరును ధరించుటయే మన స్వరాజ్యాగమనమునకు మూలకారణము

ఇకముందు మీలో నెవ్వడేని ఖద్దరు ధరించనివాడో వాడు జననీజనక భాతృహంతకుడనియే మన మూహింపవలె. మరియీ విశ్వవిద్యాలయమునందలి విద్యార్థులకు దేశసేవ చేయుటకై రెండుమార్గములున్నవి. [౧] విద్యాభ్యాసమునుమాని రాజకీయ విషయములలో ప్రవేశించి, దేశసేవా పరతంత్రహృదయులై స్వరాజ్యాగమనమునకు సహకరించు టు. ఇందులకు మీ మందలి బలవంతులైనవారు సమర్థులు [౨]

విద్యాభ్యాసమును మానక, యీ విశ్వవిద్యాలయము శిక్షాశాస్త్రులై సమస్త వస్తుజాల మొనరించుట నభ్యసించుచు, నిక ముందు మీకవసరమగునవి మనుమలకును, విదేశవస్తువుల దెప్పించుకొనవలసిన యవసరము లేకుండ చేయుట. ఇదియే మన స్వరాజ్యపీఠమున కొకదర్శనప్రాయము.

మన విశ్వవిద్యాలయములలో సర్వవిషయముల శిక్ష, విద్యార్థుల కీయబడుచున్నది మీదేశమును కాపాడుటకే యన్యదేశీయులును రారు. మీరే మీ భారతమాతకు స్వరాజ్యప్రాప్తి గలిగింపవలసియుందురు. సర్వకాల సర్వావస్థలయందును సత్యమును, ధర్మమును నమ్మి యుండుడు. దేశమాత ఆహ్వానము వచ్చినంతనే సముద్రవీచికల భంగి నేగుటకు వేచియుండుడు. మీలో ప్రతియొకడును దేశసేవ చేయవలసినదే. దేశసేవయే ముక్తిమార్గ విధానము. దేశభక్తిరహితుడు మాతృద్రోహి. విద్యార్థిబృందమే స్వార్థపరిత్యాగము చేయవలెను. నీవే చాలిన ప్రపంచమున కొదవు ప్రాయులు సర్వమును చేయ సమర్థులు దేశసేవార్థమై ప్రాణ పరిత్యాగమైన చేయవలెను స్వరాజ్యము బడయుట కిదియే సమయము. ఖద్దరును ధరింపుడు. విదేశవస్త్రముల బహిష్కరింపుడు. మాదిరిగా మన స్వదేశీయులపాటు చేయుడు.

సమయము మరువుంచినపుడెల్ల విద్యార్థులు దేశమాతకు సహాయ మొనరించుటకు సిద్ధముకండు. ఇ రల ఎవించుచుంటిని ఖద్దరునే ధరింపుడు విదేశవస్త్రముల బహిష్కరింపుడు. దేశసేవా పరతంత్ర హృదయులు గండు."

పటేలుగారి ప్రబోధము

గాంధీగారే కాంగ్రెసు కాంగ్రెసుయే గాంధీ

శ్రీయుత విఠల్‌భాయి పటేలుగారు రాజప్రతినిధి యుపన్యాసము గూర్చి కాశీ పట్టణమున నాలుగువేలజనుల యెదుట దిగువ నుపన్యాసము గావించిరి:—

రాజప్రతినిధి సెంబరు ౧ వ తేది ప్రకటన వైపు మరలెను. కొలది దినములక్రింద గాంధీగారి షరతులను అంగీకరించినట్టి మితవాదులు ఇప్పుడు ఏలకో తమ అభిప్రాయమును మార్చుకొనుట ఆశ్చర్యకరముగ నున్నది. వీరు తమపై ప్రజలకు విశ్వాసము లేదనియు, తాము నిజమైన ప్రజాప్రతినిధులము గామనియు, జైలులయందు నున్నవారే ప్రజాప్రతినిధులనియు, వారు తెలుపవలయును. వారి నాయకుడు గాంధీగారు పటేలుగారో కాని, మాలవ్యాగారో కాని, కారు. గాంధీగారే కాంగ్రెసు సభ. కాంగ్రెసు సభయే గాంధీగారు. ఈయన నొకరే కోట్లకొలది భారతీయులకు ప్రతినిధి యగుదురు కాని వారితో సంప్రదించకుండ చర్చింపబడినట్లు మీ కెప్పుడైన వినియున్నారా? రాజప్రతినిధి యొక్క ఆజ్ఞాపత్రములు జారీచేయుట ఆపవలయును. పోలీసువారి దుర్మార్గమును, సైనికుల దుర్మార్గమును జోక్యము కలుగ గూడదు అహింసకు విరుద్ధముగ పోరాడుచుండిననూ దేశము కోరుచున్నాము.

ఒక్క మాసమువరకు ఉచితము

౧. తిప్పన్న చరిత్రము	౦-౧-౬
౨ జడికంటిరామ శతకము	౦-౨-౦
౩ బమ్మెర పోతనామాత్య విజయము	౦-౯-౦
౪ క్షయ వ్యాధి	౦-౧-౦
౫ కృష్ణాలహరి	౦-౨-౬
	౧-౦-౦

ఒక రూపాయి వెలగల పై గ్రంథములను ఈ క్రింది గ్రంథముల నొకేతూరి కొనువారి కుచితముగా నీయబడును.

౧ శెట్టికుల నిర్ణయచంద్రిక	౧-౪-౦
౨ సంఘోద్ధరణము	౦-౮-౦
౩ పంచముల చరిత్ర శ్రీ శ్రీ శ్రీ జి. యస్. బీ. సరస్వతీ స్వాములుగారు	౦-౪-౦
౪ భారతీయ స్త్రీ ధర్మములు శారదాబిల్లు చర్చకు చాల అనుకూలము గ్రంథమంతయు శాస్త్ర చర్చయె	౦-౪-౦
	౨౪-౦

మొత్తము ౯ గ్రంథములు ౨-౪-౦ కు మాత్రమే యియ్యబడును.

ఇట్లు
మేనేజరు
గోలకొండ పత్రికా కార్యాలయము
తూపు బజారు హైద్రాబాదు (దక్కన్)

లాభము! లాభము!!

పెద్ద హ్యాండు ప్రెస్
చాల సరసమగు ధర

సూపర్ రాయల్ సైజుగల కొలంబియన్ ప్రెస్సు ఒకటి అమ్మకమునకు సిద్ధముగా నున్నది. మూడేండ్లే ఉపయోగింపబడినది. వలయువారు మా కార్యాలయములో విచారించగలరు.

ఇట్లు
మేనేజరు
గోలకొండ పత్రికా కార్యాలయము
తూపుబజారు హైద్రాబాదు [దక్కన్]

అధిక ప్రసంగాలు

మన పట్టణములో సంచారు రెండుమూడువారములనుండి విచిత్రమైన దోపిడీ జరుగుచున్నది. చీకట్లో కాదుసుమా! పట్టపగలే అందరు కన్నులు విప్పుకొని చూస్తూవుండగనే జరుగుచున్నది. ఈ జరిగే స్థలంకూడా పట్టణమే. కాని కొందరు తెల్లపట్టణమని కొందరు సుల్తాన్‌బజార్ అనికొందరు హైటెనిటీ అని యింకొందరు తోచినట్లు వారు పలుస్తారు. దీనికిపేరు రెంటుకుట్టేవారని నాకు ఆలోచన కలిగింది. ఏమనగా నాకీసమాధానందొరికింది. ఏమిటంటే ఈపట్టణమునకువచ్చి అవడించేవారు తమ జేబులోనున్నడబ్బు దోచుకొనబడిన తర్వాత తెల్లబోతారు కనుక దీనికి యీపేరు వచ్చింది.

* * * *

సరిగాని ఇందువున్న చిత్రాలేమిటంటే. రెండణాలటిక్కెట్టుతీసికొన్నట్లయితే శాస్త్రీపదర్శనము చూపినేవేసేటప్పుడు రు ౫౦ లు బహుమతి యిస్తారు. అయితే రెండణాలకు రు ౫౦ సంపాదించుటకు మంచిది కాదండి, మరి పత్రికలలో యీ సంగతి లెందుకు? వీరలు సంపాదించుకొంటారనియా? లేక పత్రికాధిపతులకు రు ౫౦ ల బహుమానం దొరకలేదనియా! టికట్టుకొన్నవారి ధనము కొల్లగొట్టి పోతూవుంటే మనవాడే ఒకడుకొంత అడబ్బు సంపాదించుకుంటూ వున్నాడుగదా!

* * * *

ఇందుగల చిత్రాలలో మనయువకులను నిషాలో అందాజీ అనగా ఒక ఎముకను అట్లాపైవేయుట చిన్న రబ్బరుబంతులకేయుట చాలఆకర్షించినవి. ఇంగ్లీషు జూదమే కొకుండ ఆడినవారు తలపట్టెందకుండా మధు కూడపట్టమి చేయబడును, దీనికితోడు మహో లేనందున ఒక రాజకీయము ప్రాప్తిరస్తుగారు ఈలోపం తీర్చెదరుగాక!

* * * *

రాండుటేబిల్ సభగూర్చి దేశమంతా ఆశ్లే వుడికిపోతున్నది. మొన్నటి సైమనుగారి చిలుక పలుకులకు మితవాద ప్రముఖులు సంతుష్టి జెందినారు. భారతదేశంలో మితవాదులవంటి విష్కపటులు వాకెవరును కనబడలేదు. అప్పుడే ఈసందేశం గొని గాంధీగారివద్దకు బయలుదేరారు. వారేమి జవాబు చెప్పెదరో చూడాలి.

* * * *

క్రొత్త ఫ్రాస్సారి శుద్ధచట్టమును వెలుతురులోకి తెమ్మని ప్రజలమూలు అటుంపు మొన్న పరిశ్రమాలయాలకు స్థలనిర్ణయం చేయుటకై నియమించిన కమిటివారుకూడ అదే సూచించిరి. యెవరెన్ని చెప్పితే నేమి? ఇంకా ఆ చట్టానికి బయటపడే అందుకు బలం కలుగలేదు, ఎందుకంటే ప్రతి సంవత్సరం మన పట్నంలో ప్లేగుండెను ప్రతిసంవత్సరం టీకాలువేస్తు వుండుటంవల్ల ఆచట్టం చాపచుట్టగా పడివున్నది అదిగాక యీ సంవత్సరం మహాచికొందువలన ఇంత జలహీనం కలిగింది కనుక కొన్ని టానిక్కులు (బలకరౌషధములు) పట్టవలెను తప్పక బయటపడును.

* * * *

మన దేశబంధు పత్రికాధిపతిగారు క్రొత్తఫక్కీ విమర్శనకు బూనుకొన్నారు. కొన్ని దినములక్రిందట ఈ పత్రికలో నాటకాల గూర్చి చిత్రగుప్తుడు వ్రాసియుండెను. అది వారికి అన్వయించినట్లు తలంచి చిత్రగుప్తుణ్ని బాగా తిట్టేసినాడు. తిట్లకొరకు చిత్రగుప్తుడు హైందవవేశయుడని చాటినాడు పేరు తెలుపవలసినదని అన్నాడు. వీరికి పేరు తెలియనిది చిత్రగుప్తునికి తిట్టెదుబొచ్చు కొనలులేనివిమాసాలు, వున్నటువారెటు గ్రహించినారో! పాపం వీరు పేరుకోసరం తన్నులాడుతూ వున్నారుకాని పేరు తెలిస్తే వీరికి నష్టమున్నది ఎందుకంటె వీరికి తిట్టే అవకాశం వుండదు.

* * * *

ఇక నాకు వ్రాసిందేమంటే. వేదకాలంనాటి చెబుతూ వ్రకాంక్షలు మన్నగనది వున్నవని ఋగ్వేదం, యజుర్వేదం, లోని అని కొన్ని సంస్కృత వాక్యాలు వ్రాసినారు. అవి నిజమా ఇటీవల కల్పించబడినవో నేను చెప్పజాలను. చిత్రగుప్తుడుగారే జవాబిచ్చెదరుగాక? కాని ఒక విషయము మాత్రం నాకు అనుమానం. ఆకాలంలో ఏ పీఠాధిపతులే కాని లేరు. శివభూతి జెండకొండు బొట్టు తియనికొన్న మున్నగునవి ఆ కాలంనాటికి తెలియవు. పురాణం కాలంలో కూడకేవలం ఇటీవల ఆచార్య పురుష—మూర్తులుగా వైష్ణవాచార్యులు_తమ మతానికి పేరు కలుగుతుందని రామాయణం వ్యాఖ్య చేయునప్పుడు రాముల నామ అని చెప్పుటకు బదులు చక్రవర్తి తిరుమానాము ధరతులకు, "భరతాశ్యాము" అని నుడివెదరు. ఇట్టి మతాభిమానములు పరమతదూషణలు అన్యోన్య కలహములు, యీ మధ్యనే కలిగినవి.

* * * *

వేదకాలములో మాత్రం నామాలు నిత్యం చేయువారు అగ్నివేడి మిక్కిలి తలనొప్పి లేకుండ కనుబొమలను లలాటమునకు మంచి చందనము పూసుకొనేవారు అంతేకాని యిట్టి నామాలు లేవు. వున్నచో వేదమునంతయు పరిశోధించిన మహర్షి దయానంద సరస్వతిగారికి యేదైన ప్రత్యేక నామం_క్రేడ్ మార్కు వేసుకొనే అంకుశం బుట్టలేదు. ఆ కాలంలో మన దేశబంధు పత్రికాధిపతిగారుంటె తప్పక క్రొత్త ట్రేడుమార్కు సూచించి యుండెడివారే లేక వీరు దయానందుల వారికి నామం సూచించే అందుకు ఇదివరకే వున్నవన్ని అందరు మతాచార్యులు ఆక్రమించేయించుకొనుటచే, క్రొత్తది వారికి తోచకుండ వచ్చునని జవాబిస్తారేమో.

* * * *

అయితే చిత్రగుప్తునికి హిందూ మతాభిమానంలేదట నామంలేక పోగానే మతాభిమానం వుండదా? పెద్దపెద్ద పంగనామాలు పెట్టుకొన్నవారికి మతాభిమానం వుండుటచే హిందూ మతాన్ని ఉద్ధరించుటానికి యేమి ప్రయత్నాలు చేస్తున్నారో దేశబంధు పత్రికాధిపతులు తెలుపకోరుతాను. నాకు మట్టుకునాకు నామాలు పెట్టుకొనే అభిమానం దప్ప వారు చేయుచున్నది యేమి లేదని తోస్తుంది, నామాలుగీమాలు లేని ఆర్యసమాజకులు హిందూ మతముగూర్చి పాటుపడుచున్నదానిలో నామాలు వేసుకొన్న వారంతా ఒకపాలైన చేయుటంలేదు. సరిమీరు ముక్కలి మతంతీసించే అందుకు కారణాలు కల్పిస్తూ వున్నారు. వ్రాయాలంటే చాల వున్నది. కాని ఇప్పుడింతటితో చాలు కాని ఒక్క సంగతిమాత్రంచెప్పి ముగిస్తాము. దేశబంధుపత్రిక మొందు వారపత్రికగా తీస్తారట. అప్పుడు చిత్రగుప్తుడు బోలువారిని బాగా తిట్టవచ్చునని కాబోలు „వీరు నాకలప్తు పోటుకు భయపడుదురని" వ్రాసినారు వీరి "కలప్తు పోటు" ఎంత తీక్షణంగా వుంటుందో చూడాలని నాకు కూడ కుతూహలం_వీరి క్రొత్తమాదిరి విమర్శనము అందరు నేర్చుకోవాలి. ఇది సులభంగా అలవడును. దీనికై ఏ డిగ్రీలు పొందవలసినది లేదు. కొద్దిగ దేశబంధు పత్రికాధిపతిగారి శిష్యత్వం చేస్తే చాలు.

పత్రికా విలేఖరులకు

గ్రామములనుండి గోలకొండపత్రికకు వార్తలు వ్రాయువారు కొందరప్పుడప్పుడు అట్టివార్తలను వారి వ్యాప్తికి పంపుచున్నారు. ఇట్టివార్తలు వ్రాసినవారు తమసంతకములు చేయని కారణమున పత్రికాసంపాదకులు ఆవార్తలను స్వీకరించుటలేదు. మరియొక సంగతి ఏమనగా వార్తలువ్రాయువారును వ్యాసములు వ్రాయువారును తమ వ్రాతలను పత్రికాసంపాదకునకు పంపవలయును. నాకుపంపుట క్రమమైన పద్ధతికాదు. ఈపద్ధతిలేనియెడల పత్రికలో వార్తలు ప్రకటింపబడుట యందు ఆలస్యముకూడ జరుగును. కొన్ని సారులు జిల్లాలలోని యుత్సాహవంతులు మీరు నేరుగా వ్రాసినచో పత్రికాసంపాదకులు ప్రకటింపరేమోయని తమ సంశయమును ప్రకటించిరి. యథార్థమునట్లు జరుగదు. గోలకొండ పత్రికా సంపాదకులు గ్రామవార్తలను ప్రకటించుటయందు చాల శ్రద్ధను చూపుచున్నారు. కనుక జిల్లాలలోను తాలూకాలలోను గ్రామములలోను ఉండు ఉత్సాహవంతులు సంశయింపక వార్తలను పత్రికాసంపాదకులవద్దకు నేరుగా పంప ప్రార్థితులు. మేమిట్లు వ్రాయుట ఆలసదనముచేతగాని సంపాదకులను నిరుత్సాహపరచు నుద్దేశముతో గాని ఏమాత్రము కాదు. క్రమపద్ధతినవలంబింపవలయునని యీ పత్రికావిలేఖరులు తమ జవాబుదారీని బాగుగా గ్రహింపవలయుననియు తలచియే ఈవిజ్ఞప్తిని ప్రకటించుచున్నాము.

గోలకొండ పత్రికా సంపాదకుల్లును గ్రామవార్తల వ్రాయు విలేఖరులను తగినవిధమున ప్రోత్సహింతురని మేము నమ్ముచున్నాము. మరనాస్త్రిములోని గామమునం విశేషకష్టముయొక్క నియమములను బాగుగా నెరుగ వారికి తెలియుటకై ముఖ్యనియమములను పత్రికాముఖమున ప్రకటించుచుండుట లాభప్రదముగ నుండునని సంపాదకీయవర్గమునకు సవినయముగా సూచించుచున్నాము.

కేంద్రసంఘకార్యాలయము ౧౩_౧౦_౩౯ } మాడపాటి హనుమంతరావు.

గ్రామ సమాచారములు

కల్వారాల

(ఒక విలేఖరి)

రైతుల కష్టములు

ఈ గ్రామము నాగర కర్నూలు తాలూకాలో చేరిన జాగీరు గ్రామము. జాగీర్దారు గారు కాలముచేయుటచే ఇపు డిది కోర్టు స్వాధీనములో నున్నది. జాగీర్దారు కాలమున భూమి శిస్తు ధాన్యరూపమున వసూలుచేయబడు చుండెను. వీరుకూడ జాగీరాదాయముపై పరకుగొన నందున రైతులకు స్వేచ్ఛాలాభ ముండు చుండెను. కొన్ని నెలలు నాగర కర్నూలు తహసీలు స్వాధీనములోనున్నప్పుడు రైతుల కెంతయో ధనకష్టము కలిగెను. బందోబస్తు చేయుటకు నౌకరులు వచ్చిరేమో మామూ లిచ్చి చెప్పి పొట్టబోసి కొనిరని తెలియుచున్నది.

గ్రామాధి కారులు

గ్రామ పటువారిగారు ప్రతి సంవత్సరం జమాబందీ ఖర్చులను మిషతో చేనవేలు వసూలు చేయుచుందురు. మాలీ పటేలుగారి దుండగములు ప్రబలుటచే. వారిని తొలగించుటకు విశ్వ ప్రయత్నముచేసి కృతకృత్యులైరి. కాని ఇప్పటికినివారు రైతులను లేనిపోని ఆపదల పాలుచేయు చున్నారట. కనుక రైతుల కష్టములు అధికారులు తొలగించెదరా?

బాసర

(స్వంత విలేఖరి)

కాలస్థితి

వర్షములులేవు పశువులకు మేతలేదు. కసవులభించుట కష్టముగా నున్నది. కాలము నసీతో పముగా నున్నది. ధరలు హెచ్చుచుండుటగా నున్నవి. నేదునొనగకు [illegible] పురుగెక్కు చున్నది.

గిర్ని

దీనిని కొన్ని దినముల క్రితము శేషయ్యగారు కొనినారు. పూర్వము వీరింటి కొన్ని వేలు [illegible] దొంగలపహరించిరి. ప్రస్తుతము వీనిని కొనిరి. ఈ నష్టమును పూర్తి చేయుటకై బజారుకన్న సుమారొక [illegible] పెట్టిరి. పిండియు తక్కువ యిచ్చుచున్నారు.

కలరా

[illegible] యెడ కొందరిని యేదేవత యింకా యుచున్నదని చున్నది. ఈవారము [illegible] నేసరుభారము హెచ్చించు చున్నారు. చందాలు [illegible] లిచ్చినది.

పాఠశాల

[illegible] కాలము నుండి మిక్కిలి దుస్థితి యందుండెను. ప్రధానోపాధ్యాయుడు మార్పుచెంది చాలకాలమైనను క్రొత్త యుపాధ్యాయు నియమింపలేదు.

అంధ్రభాష

ఈ గ్రామములోని [illegible] తెలుగు వారి [illegible] అన్యభాష నేర్చుచు చున్నారు. ఇకపట్టి [illegible] మ్రొక్కు [illegible] పాత [illegible] మాతృభాష ప్రయోగించుట లాభదాయక మా? [illegible] కాని [illegible] బజారుగాను [illegible] తీసుకొనవలయును.

పెన్షనర్లు

[illegible] పెట్టినది. అందు [illegible] ప్రస్తుతము [illegible] వ్వ శర్మగారు [illegible] కల్పుచున్నారు.

వైద్యము

[illegible] ప్రాక్టీసులో నా [illegible] ద్యము నేర్పుచున్నారు.

పోస్టు

భయాపహారణ నేరము మోపబడి [illegible] ర్వప్పయ్య [illegible] గారు ఉద్యోగమునుండి తొలగింపబడిరని వినుచున్నాము.

సరస్వతి

ఈ దేవాలయమందు పెట్టెముఖ్యులు తిమ్మశెట్టి యను భవించుచుండెను. అతడు నిస్సంతతిగా మరణించుటచే వ రసులకు బ్రాహ్మణులు తగవులాడుచున్నారు. ఉద్యోగముతో యించినగాని సరస్వతి తన క ప్రకాశము నలుపదేమో?

అనుష్టానికులు

ప్లేగుకాలమగుటచే కాబోలు అనుష్టానికుల సంఖ్య తక్కువగానున్నది. వీరు గ్రామములో మధూకర మెత్తుకొని అనుష్టానము సల్పుచు తమ యభీష్టముల తీర్చుకొని వెడలు చున్నారు.

శిలారుమియాగూడెం

(ఒక విలేఖరి)

అమీను సా॥ దౌర్జన్యము

మున్నెరం అమీను సా॥ కనుకయ్య లేనిస మయమున వచ్చి వారియింటికి బియ్యంవగైరా సామగ్రికొరకు మనిషిని పంపినారు. వారి యింట్లోవున్న స్త్రీలు మగవారు లేరు వచ్చినతరువాత తీసుకొని వెళ్ళవలసినదని చెప్పినారు. అంతట ఆ మీను సా॥ వెంటవాడున్న అసర్తుని ఇంటికివచ్చి స్త్రీలను అనేక మర్యాదలాడిరి వారి దౌర్జన్యము నకు తిట్లకు సహించలేక ఇంటిలో చొరబడుదురేమో యను భయమువలన స్త్రీలు ఇంటిలోనున్న సామగ్రి యిచ్చినారు. అవితీసుకొని తక్కువపడ్డ వస్తువులు రెండవకోమటి ఇంట్లో తీసుకొని వెళ్ళినారు. మరునాడు ప్రొద్దున కనకయ్య యిం టివారు నిద్రలేవకముందే వచ్చి వారి ఇంటి ముందర వున్న అర్రలో గడ్డి తీసుకరమ్మని మాదిగవాండ్లను పంపినారు మే ము ఇంట్లో చొరబడి తీసుకరామని మాదిగవాండ్లు జవాబు చెప్పినారు, అంతట అమీను సా॥ స్వయముగా వంటవానితో సహా వచ్చి ఇంట్లో జొరబడి గడ్డిమోపు తీసుకొని వెళ్లినారు వారికి గడ్డిమోపుకుగాని సామగ్రికిగాని ప్రతిఫలముగా తిట్లు తప్ప మరేమి యివ్వలేదు,

జనగామ

సర్కారికము బకాయు లేకుండ వసూలు అగుచుండుట

వ్యవసాయము

ఈ తాలూకాయందు కొన్ని గ్రామములలో చెరువు లు కుంటలు నిండినవిగనుక వరివిశేషముగా సేద్యము చేయుచు న్నారు. కొన్నిగ్రామాలలో కొద్దివర్షముపడి పునాస పైరులు మాత్రము వేసి బావుల ఆధారమువలన వరినాట్లుపోసి వర్షము నకొరకు యెదురుచూచుచున్నారు.

పశువులు

అక్కడక్కడ మసూచి అంటుకొని మేతలేక కొన్ని నీళ్ళు లేక కొన్ని పశువులు [illegible] మరణించినవి గడ్డికి చాల్ల కష్టము జరుగుచున్నది.

వానలు

ప్రస్తుతం కొన్ని వారలలో వానలులేక గడిచిపోయి నవి. పుష్యమి [illegible] మేమునేయునో తోచదు. కాని సన్నాహమున ఉన్నవి.

వ్యవహారము

మా తాలూకాయందు ఈసంవత్సరము సర్కారు బకా యు లేకుండా వసూలు అగుచున్నది. ఎందరో పటేల్ పట్వా రీలు బకాయి వసూల్ లో అవమానము పొందుచున్నారు. పాపము! ఈ గ్రామోద్యోగులు ఇంతకుపూర్వము సర్కారీ పైసల రైతులవద్ద వసూల్ చేసుకొని గ్రామముపై బకాయిపెట్టి అప్పుప్రకారం లంచములిచ్చుచు రైతులు వచ్చినవ్వలేదనియు వారిలో కొందరు నా దార్ అయినారనియు యింక కొందరు ఫరారీ అయినారనియు మరికొందరు గ్రామంలో వుండరని యు వారినామ్ము గ్రామంలో లేదనియు ఏమేమో మిషలు చెప్పుచుండెడివారు. ఈమోడీమాటలన్నియు సాగలేదు. కాని బొత్తిలకు బోలేదు. ఇంక వేలకొలది పాతబకాయ

లున్న గ్రామముపై యున్నది అది నోటులేని దీవ్రతైతులనుండి వసూల్ కావలెను. ఆ రైతులు తమ భూములను అమ్మియు తమ పశువులను వేలంపాడించియు ఋణవిముక్తి కావలెను గారా! కాలమహిమ వ్యవసాయి తాను స్వయముగా పాటు బడి అనేక జీవులకు ఆహారముపెట్టి ప్రభుత్వమునకు ప్రాణ గడుపు దాటకుండా గట్టి గ్రామాద్యోగులు తిరిగి రైతుపేరట వ్రాసి పెట్టిన బకాయికొరకు సర్వస్వము గోలుపోబట్టిరి. గ్రామాధికారులారా! రైతుల భూముల పశువులగొని వారిని సేవకులుగా చేసుకొంటిరి. ఇప్పుడు మీ కానందకరమేగదా! కానిందు దైవమునకు చాటులేదు.

పష్మాజిపురము

[ఒక విలేఖరి]

పోలీసుపటేలుల క్రమము రాత్రిపాఠశాల మూయించు ప్రయత్నము

ఈ గ్రామము అత్రాపుబల్దా జిల్లా జనూబీ తాలూకాలో గలదు ఈ గ్రామమున ఖుర్దాద్ ౧౩౫ నుండి బీద పిల్లలకు రా త్రిపూట విద్యాభ్యాసము చేయింపబడుచుండెను కాని యిక్కడి పోలీసు పటేలు పాఠశాలను ఆపివేయుటకు ప్రయ త్నించి ఎన్నియో సారులు ఆపివేయవలసినదని చెప్పెను. కాని ఆపివేయనందున సుమారు యిరువది దినముల క్రిందట రాత్రిపాఠశాలకు ఎవరైన విద్యాభ్యాసము కొరకు పోయినచో ౨౫ రూపాయల జరిమాన ౨౫ పాపోసు దెబ్బ లు విధింపబడునని చాటించెను కాని రాత్రి పాఠశాల ఆపి వేయవలయునని వ్రాసియిచ్చినంతవరకు అపమని గట్టిగా పట్టుపట్టి నందున ఆగి పోలేదు. పటేలుగారు వ్రాసియిచ్చు టకు సమ్మతించకపోయిరి. ఏ విధముగా నైనను అపుటకు తలపెట్టి యిక్కడి పేరుగాంచిన వొక పరేవారు సహాయ ము గైకొని స్వకపోలకల్పనంబులచే పన్నుల నిరాకరణోద్య మము ప్రారంభించుచున్నారని అమీను సాహెబుగారితో చెప్పిరి. రాత్రిపాఠశాల నాపకుని ఆరెస్టు కానున్నదని గ్రామ ములో చెప్పినందున పాఠశాల ఆగిపోయెను. పాఠశాల ఆగి పోయిన రెండు మూడు దినములకు అమీను సాహెబు గారు వచ్చి విచారణ సలిపిరి. మొబాదుచేత సర్కారు వారి యే శిస్తు యిచ్చినను దానిని గ్రహించుటకు సంసిద్ధులమని పాఠశాల ఆపివేయుటకు తలపెట్టి యీనాటి పన్నుగడ వన్న దనియు తెలుపబడెను, పోలీసుపటేలుగారిని మొబాదు చేయు చున్నందున వారు చేయ లేకపోయిరి. మహావేదము ౧౦ వ తేది నుండి పాఠశాల క్రమముగ జరుగుచున్నది.

నోటీసు

మింజానిబు మామిలపర్తి రామకిషన్‌రావు వల్దు హనుమంతరావు సాకిన్ వెలకతుర్తి తా॥ హుజూరాబాదు జిల్లా కరీంనగరు.

పల్లార్షా రైల్వే ఉన్పల్ స్టేషన్ సమీపమున నూరుపన్ను వేసి శెట్టి వీరమల్లునాయుడు సాకిన్ కరం లాపురం తా॥ హుజూరాబాదుగారికిన్ని జాయింటు లో నత్తి వడ్లగిర్నివున్నది. ఆగిర్ని నూ పుభయు లు చేసిగున్న పర్వాటులప్రకారముగా పని జర్పించ బడుచుండెను, కొంతకాలము నుండి అతడు నాకు గిర్నిలెక్కలు వగైరా చూపించనందున వలన మేమువ్రాసుకొన్న కరారు కాగితములకు వ్యతిరిక్తముగా నడిచినట్లుతోచుచున్నది కావున గిర్నికి అతడు బాధ్యుడు గాడు ఎవరైనను గిర్ని కుదువబెట్టుకొనుటగాని క్రయమునకు తీసుకొనుటగాని అతనితో వ్యవహారము జరిపిన ఎడల కరారు ప్రకారం రద్దుపుచ్చగలదు.

సూచన

కొన్ని అనివార్యకారణముల వలన ఇకపై కాలమునకు పేపరు వలయునని ౧౦ పేజీల ప్రకటింపబడినవి. పాఠకులు మన్నింప ప్రార్థితులు.

సం॥

గోల్కొండపత్రిక
ప్రమోదూత నామ సం॥ ఆషాఢ బ॥ ౧౩
బుధవారము

మనపశుచికిత్సాశాఖ

—

ఈ శాఖయొక్క ౧౯౩౮ వ సం॥ నివేదిక ప్రచురింపబడినది. ఈసంవత్సరము గత సంవత్సర నివేదిక త్వరగా ప్రచురించినందులకు శాఖాధ్యక్షు లెంతయు ప్రశంసనీయులు. ఈశాఖవారు సంవత్సరమంతయు చేసిన ఘనకార్యములగూర్చి ప్రభుత్వమువారే అభిప్రాయము నొసగినారో వేరొకచో ప్రచురించినదాని వలన విదిత మగును. ప్రభుత్వము వారే ధనము వృథావ్యయమయ్యెనని వగచుచున్నారు. అట్టి యెడ ప్రజలెట్టి అభిప్రాయము కలిగియుందురో వేరుగ చెప్ప నవసరములేదు.

ప్రభుత్వము వారి విమర్శన ననుసరించి శాఖాధ్యక్షులు దావాలగూర్చియు, వ్యాధివ్యాపకము గూర్చి తెలిసికొనుటను గూర్చియు. సూచనలు గావించుటకై అజ్ఞాపించ శాఖాధ్యక్షులెట్టి అభిప్రాయము నొసంగలేదని తేలుచున్నది. దీనివలన అధ్యక్షులవారి అసమర్థతయే కాని లేక వారి అశ్రద్ధయే కాని విదితమగును. తుదకు శాఖాధికారుల దావాల గూర్చి ప్రభుత్వము వారే కొన్ని యేర్పాట్లు గావించినారు. రాష్ట్రములోని యేభాగమునందు యేవ్యాధి వ్యాపించియున్నదో కనుగొనుటయు కనుగొని తన్నివారణోపాయములకై ప్రయత్నించుటయు శాఖావారి విద్యుక్తధర్మము. పశువ్యాధి నివారణకే ఈ శాఖ శాశ్వతము చేయబడి యున్నదికదా! ఇదియే వీరు నిర్వహించ జాలనిచో వీరుచేయు ఘనకార్యములేవి? పట్టణములో ధనికుల గుఱ్ఱములకును కుక్కలకును, అపుడపుడు సంభవించు వ్యాధుల కౌషధము లొసంగుటయా? లేక వేతనముల బరాబర్లు వ్రాసి పంపుకొనుటయా? ప్రస్తుత స్థితిలో ఇదియే జరుగుచున్నది, లేనిచో ప్రభుత్వమువారు యీవాక్యములు వ్రాయకుండెడివారు —

"పరిశుద్ధముగా వ్యాధివ్యాపకము గూర్చి నిజవార్తలు తెలుపబడ కుండుటచే ఎంతవరకు అధిక సంఖ్యాలెక్కలు చేయబడెనో ఈ శాఖచే వ్యయ పరచుచున్న అమితధనము పాడగుచున్నదనియే చెప్పవలెను?"

రాష్ట్రములో పశుచికిత్సా శాఖకలదనియు వారు రైతుల పశువులకుచితముగ ఔషధము లొసగెదరనియు మన రైతులకుతెలియకపోవుటయు పశువ్యాధి వ్యాపించిన సమయమున తోచిన చిట్కావైద్యములు చేసికొనుట. దీనిచే లక్షలకొలది వ్యాధిగ్రస్తమైనచో దేవతలకు మ్రొక్కులు, బలులు నిచ్చెదరు. తెలియని వారు మరేమిచేయుదురు? కనుక రైతులకీ శాఖ తెలియుటకు గాను ప్రచారము గావింప యున్నది. వివిధ లఘు పుస్తకములు దేశభాషలలో ప్రకటించ వలసియున్నది. వ్యాధి ప్రబలినచో వెంటనే శాఖవారికి తెలుపునట్లు యేర్పాట్లు చేయవలసి యున్నది. ఈవిషయమున మేము దిగువ సూచనలను గావించుచున్నాము —

౧ పశువ్యాధి గ్రామములో వ్యాపించిన వెంటనే ఆగ్రామపు పోలీసుపటేలు తాలూకా లేక జిల్లా పశుచికిత్సాశాఖకు రిపోర్టు నివ్వవలయును

౨ రిపోర్టు చేసినవెంటనే తాలూకా లేక జిల్లాధికారి తగినవారిని ఆప్రాంతమునకు వెంటనే పంపవలయును.

౩ రైతులకు వలయు మందులు ఉచితముగ నివ్వవలయును.

౪ ఉత్తర ప్రత్యుత్తరములద్వారా తెలిసికొను వారికి తగు సూచనలు గావించవలయును.

౫ లఘుపుస్తకములు దేశభాషలలో ప్రతివ్యాధినిగూర్చి ప్రకటించి ఉచితముగ పంచిపెట్టవలయును.

౬. ప్రతి తాలూకాకొక పశుచికిత్సా శాఖోద్యోగి నుండవలయును.

ఈ విషయములు దయామయులగు ప్రభుత్వమువారు దీర్ఘముగ నాలోచించి ధనము ఉద్యోగులజీవనమున కేవ్యయము కాకుండ,అయ్యది సద్వినియోగమై రైతులకు లాభప్రదమై, దేశమునకు కీర్తివంతమై ఒప్పునట్లు తగు విధాన మాచరణయందుంచెదరని మేము కోరుచున్నాము

పత్రికా శాసన ఫలితము

భారతశాసన సభయందు ఎస్ కె మిత్రగారి ప్రశ్నపై హోంమెంబరుగారు దిగువ విషయములు తెలిపిరి —

పత్రికాశాసనము ప్రకారము౧౮౦పత్రికలనుండి సెక్యూరిటీ కోరబడినది దీనిలో చాలమట్టుకు భారతీయులు నడుపు చున్న పత్రికలుబొంబాయి నగరమునందే హెచ్చు పత్రికల నుండిధరావతు కోరబడినది

బొంబాయి	౩౫	బర్మా	౫
పంజాబు	౨౫	అస్సాం	౪
ఢిల్లి	౨౫	పరిహద్దురాష్ట్రము	౩
మద్రాసు	౧౯	మధ్యరాష్ట్రము	౨
సంయుక్త రాష్ట్రము	౧౩	బిహారు	౧
వంగ రాష్ట్రము	౯		
		మొత్తము	౧౮౦

వీనిలో దాదాపు ౬౦ పత్రికలు ఆగిపోయినవి అనగా సగము పత్రికలు నిలచిపోయినవన్నమాట రెండుపత్రికల ధరావతు జప్తుచేయబడినది ధరావతు నిరాకరించిన ౭ పత్రికలపై చట్టప్రకారము అమలు జరుపబడినది

లాహోరులో వందేమాతరం భారత్ పత్రికనుండి ధరావతు కోరబడినది

నెల్లూరునందు జమీన్ రైతు పత్రికనుండి రు ౫౦౦ ధరావతు కోరబడినది "సమాచారపత్రిక" నుండి రు ౧౦౦౦ ల సెక్యూరిటీ కోరుచు నోటీసు నివ్వబడెను ఇదేవిధముగ రావు కృష్ణ ప్రెస్సుకు నోటీసు యొసంగబడినది

కాల్యాణనందలి కర్మవీర్ పత్రికనుండి రు ౧౦౦౦ ల ధరావతు కోరిరి

—

విలేఖకులకు సూచన

౧ తప్పుల తడక [ఇంగ్లీషు పదము లెక్కు వగ నిండియున్నందున ప్రకటింపజాలము] ౨ నా ఉద్యోగ ప్రయత్నము ప్రకటింపబడదు, ౩ పెన్సిల్ తో వ్రాసినది ప్రకటింపబడదు ౪ వినగలిగితిమి [విన్నాము గూర్చి ప్రకటింప నవసరము లేదు]

[గో॰ సం]

స్థానికవార్తలు

తహసీల్దారుల మార్పులు

మౌల్వీ ఫారూఖ్ హుసేన్ సా॥ వరంగల్లుజిల్లా మహబూబాబాదు నుండి వరంగల్లు తాలూకాకును ఖాజా ఖదీరుద్దీన్ సా॥ జగిత్యాలనుండి వరంగల్లు జిల్లా మాలు మదద్గారీకిని పరమానంద లాల్ గారు మధిర నుండి జగిత్యాలకును, మధిరకు ఆ తహసీలుయొక్క పేష్కారుగారే ప్రస్తుతము పనిచేయుదురు

భువనగిరి డిస్ట్రిక్ట్ ఆఫీసరు

ఇంతవరకు సాతూరు యందున్న రాయ బర్కత్ రాయ గారు భువనగిరికిని భువనగిరి యందున్న మౌల్వీ జాఫర్ హుసేన్ సాహెబు లింగసూరునకు మార్చుచేయబడిరి

మెదకు సెషన్సు జడ్జి

నవాబు అలీ యార్జంగ్ బహద్దరు ఉపకారవేతన మొసగ బడెను అయినను వీరు పబ్లిక్ మెజిస్ట్రేటుగా నియమింపబడిరి వీరికి ఉపకారవేతనము పోగ రు ౫౦౦ ల వేతనమొసగ బడును

లేడి సుపరింటెండెంటు

నిజాం కాలేజి లేడి సుపరింటెండెంటుగను మిస్ ఎ ఎస్ కేలిగారి యుద్యోగ కాల పరిమితి యింకొక సంవత్సరము హెచ్చింపబడినది.

గ్రాంటు

స్లో క్షి బాలికా పాఠశాల గ్రాంటు నిచ్చు కాలము మూడు సం త్సరములవరకు హెచ్చింపబడినది

విద్యార్థి వేతనము

మహమ్మదు బహద్దర్ ఖాన్ రాయ్ ఖ్రిజ్ రాజ బహద్దరు గారకు యూరోపునందు వైద్యము నేర్చుటకుగాను విద్యార్థి వేతనము లొసగ బడినది

రౌండు టేబిల్ సభా ప్రతినిధులు

హైద్రాబాదు రాష్ట్రపు రౌండుటేబిల్ సభాప్రతినిధులు సీమనుండి జూలై ౨౫ తేదీన వచ్చెదరు

సివిల్ సర్వీసు విద్యార్థులు

గులాం జెలాని మీరు అబిదలీఖాన్ ఎక్ కామర అఖ్తర్ హుస్సేన్ అహమదొహిద్దీన్ గార్లు ఈ సంవత్సరము హైద్రాబాదు సివిల్ సర్వీస్ పరీక్షకు ఎన్నుకొనబడిరి

చరిత్రా స్థలము వీక్షించుట

నిజాంకాలేజి విద్యార్థులు ౩౦ మంది అది వారము నాడు ప్రొఫెసరు శ్రీ గూడ హనుమంత రావుగారితో గోల్కొండ కిల్లాకువెళ్లి చరిత్రా విషయములను చూచివచ్చిరి

అజంతా గుహలు

సిటీ కాలేజి అధ్యక్షులగు సయ్యద్ అజంసా హెబు సాంకేతిక పాఠశాల దర్శించుటకుగాను తిరుగానమ్మూరు సంస్థానమునకు వెడలిరి

ఉస్మానియా కాలేజి

గతసంవత్సరమువలె ఈ సంవత్సరముకూడ ఎం॥ ఎ పరీక్షకును ఎల్ ఎల్ బి కిని ఒకేసారి చదువుటకు విద్యార్థులకనుజ్ఞ నొసంగుటకుగాను ఆలోచన యందున్నది.

విద్యాశాఖ

నాగ్పూరునందలి కాలేజి ఉపాధ్యాయులగు మౌల్వీ అబ్దుల్ అలీం సా॥ బి ఎ॥ ఉస్మానియా ట్రెయినింగ్ కాలేజికిని ఉస్మానియా ట్రెయినింగ్ కాలేజి ఉపాధ్యాయులగు విద్యానాథ అయ్యర్ గారు నిర్మల హైస్కూలు ప్రధానోపాధ్యాయులుగను, రామచందర్ గారు నిర్మలనుండి జాగీర్దారుల కాలేజిపైకను మార్చిచేయబడిరి.

మాలుశాఖ సహాయ కార్యదర్శి

మహబూబ్ నగరు డివిజన్ నుండి గులాం మొహియొద్దీన్ ఖాన్ సా॥ మాలుశాఖ మదద్గారీపై మార్చిచేయ బడిరి

సెలవు

పర్గి తహసీల్దారులగు మిర్ రజా అలీ సా॥ కు ఉపకారవేతనము పిలుపుర్తి సెలవు అంగీకరింప బడినది వారిస్థానమున మహబూబులగు అమారత్ సా॥ పనిచేయుదురు

ఆత్మహత్యలు

నిన్న హాయత్నగరు సాగరు చెరువులో ఇరువురు ఆత్మహత్య చేసికొనిరని తెలియుచున్నది

అరిష్టాల సహాయ కార్యదర్శి

తారాపూర్ జీగారు తమపదవి చాం నిన్న నైకొనిరి

పశువైద్య శాఖా నివేదిక

ప్రభుత్వమువారి అభిప్రాయము

మన ప్రభుత్వమువారు ౧౩౩౯ ఫ. పశువైద్య శాఖా నివేదిక ప్రకటింపబడినది. ఈ శాఖకు నవాబు రయీసు జంగ్ బహాదరు అధ్యక్షులుగా నుండిరి. వీరు తమ ౭ మాసముల తరువాత కొన్నాళ్ళు సెలవు తీసికొని నపుడు ౫ మాసములు వారి స్థానే పనిచేసిరి. వీరు ౨౩ దినములు దౌరా చేసిరి. రామచంద్ర మొదలియారుగారు తప్ప మిగత మెడికలు ఆఫీసరులు ౧౮౭ దినముల కన్న తక్కువ దౌరా చేసిరి. ఇది చాలతక్కువయని ప్రభుత్వమువారి అభిప్రాయము పడినారు. గత రెండు సంవత్సరముల నివేదిక వీక్షించినపుడు అధికారులు యింకను హెచ్చు దౌరా చేయవలయుననియు అధికారుల దౌరా గూర్చి గావించవలయుననియు సూచనలు సూచింపబడి యుండెను. కాని ఇంతవరకు అవ్యవస్థ లెట్టి సూచనలు చేయలేదు. కనుక అధ్యక్షులు కనీసము ౧౦౦ దినములును, నాయబు మెడికలాఫీసరులు ౧౫౦ దినములును, దౌరా చేయవలయునని ప్రభుత్వమువారు సూచించుచున్నారు. అధికారుల అనుభవము హెచ్చు చేయుటకుగాను, శాఖవారు ప్రయత్నించు చుండుట సంతోషకరము.

వ్యాధులచేత చనిపోయిన వాని సంఖ్య చాల స్వల్పముగా చూపబడుచున్నది. గత సంవత్సరము కన్న నివేదిక కాలమున సంఖ్య హెచ్చినను మొత్తము ౬౦౦ కన్న తక్కువే. దీనిలో సగము రిండర్ పెస్టు (Rindor pest) వ్యాధివలనను, మరికొన్ని హెమరాజిక్ స్పెటికాస్మియా (Heamorragic Speticaemia) వలనను చనిపోయినవి. పశువులకు వ్యాధి రాకుండునట్లు ౧౦౩౫ టీకాలు వేయబడినవి. ఇతర రాష్ట్రములు అనగా మధ్యరాష్ట్రములు చెన్నరాష్ట్రము అంకెలను బట్టిచూడ ఈ రాష్ట్రములో సంఖ్య తక్కువ చూపబడినది. టీకాలు కూడ తక్కువవేయబడినవి. వ్యాధులు వ్యాపకము గూర్చి నిశ్చితులు శాఖవారికి తెలుపకుండినను శాఖవారు టీకాలు హెచ్చుగా వేయకుండినను, ఈ శాఖకై వ్యయపరచుచున్న హెచ్చుధనము వృథా ఖర్చగుచున్నదనవచ్చును. గత సంవత్సరము వ్యాధి వ్యాపించిన వార్తలు తెలుపుటకు యేమి చేయవలయునో సూచించవలసినదని అధ్యక్షుల వ్రాయబడెను. కాని ఇంతవరకేమియు తేలలేదు. ఈ సంవత్సరము కూడ ఈశాఖవారు నల్లగొండ మున్నగు కొన్ని జిల్లాలలో వ్యాపించిన వ్యాధులను నివారింప జాలలేదు. కనుక ప్రస్తుత ఏర్పాట్లను సంస్కరించవలయును. ఈ కార్యమును ఈ శాఖాధ్యక్షులు ముఖ్యముగ తలంచవలయును.

అశ్వ సంతానోత్పత్తి గూర్చి ప్రభుత్వమువారు స్కీము నాలోచించుచున్నారు. మహబూబ్‌నగర్ ప్రతిష్ఠాపనలో అమలునందున్న విధానమును ప్రోత్సహించవలయును.

శాఖయొక్క మంచి పరిపాలనమునకు అధ్యక్షులు ప్రశంసనీయులు.

నోటీసు

మింజానిబు మరెడ్డి ప్రతాపరెడ్డి మః కొండనసిపల్లి తా॥ అచ్చంపేట జిల్లా మహబూబ్ నగరు

ఇందువల్ల సమస్తజనులకు తెలియచేయడం ఏమనగా, నాద్వితీయ పుత్రుడగు చిన్నకృష్ణారెడ్డి పటేలుగారు తన వృత్తివదలి హైదరాబాదులో కొందరు మూర్ఖులతో సహవాసము చేసి చెడ్డ మంగా ద్రవ్య వ్యయము చేసి యున్నాడు. ఇంకను చేయగల ఉద్యుక్తుడైయున్నాడు. కావున ఎవరు గాని అప్పుగాని ఏలాటి వస్తువులపైన గాని ద్రవ్యము యిచ్చి తీసుకోవడం మానవలయును. ఇతని తాలూకు మాతృపుండ నేరదు.

వివిధవార్తలు

పటేలుగారి సూచన

బొంబాయి నగరమున వల్లభభాయి పటేలుగారు ఉపన్యసించుచు కాంగ్రెసువారికి ఇంగ్లీషువారితో నే కాని, ఇంగ్లండుతో కాని, పోట్లాటలేదనియు మాకోర్కెలను తీర్చవలయునని యే మేము ఇంగ్లండుతో కోరుచున్నామనియు, తాము సంధికై సిద్ధముగా నున్నామనియు, తెలిపిరి.

ఘోర ప్రమాదము

ఇంగ్లండునందు వాయువిమానము బ్రద్దలగుటచే ముగ్గురు స్త్రీలు ఆయిదుగురు పురుషులు మాడిరి.

బొంబాయి ప్రభుత్వము: ఖద్దరు నిషేధము

ఖద్దరు కట్టుకొనుటవలన ఒక ఫించను ఉద్యోగిని ఎరవాడ చెరసాలలోనికి వెళ్ళనివ్వలేదు, ఖద్దరు రాజకీయచిహ్నమని హోంమెంబరుగారు తెలిపిరి.

బొంబాయి వర్తకుల ప్రతిజ్ఞ

బొంబాయి నగరమునందలి ౪౫,౦౦౦ మంది వర్తకులు దేశవస్త్ర బహిష్కారమునకు సమ్మతించి ప్రమాణ పత్రము లపైసంతకములను జేసిరి.

సివిలియన్ దురాగ్రహము

రాజప్రతినిధి భారతీయ నాయకులను "డియ్యార్ సర్" అని వ్రాయుచుండుటచేత తన గౌరవము పోగొట్టుకొనుచున్నాడని ఒక సివిలియన్ ఇండియన్ డెయిలీ మెయిలు పత్రికకు వ్రాయుచున్నాడు.

గాలిరాటము

కాడిపర్తియందు వీ. శ్రీ వాసయ్యగారు గాలిరాటము కనిపెట్టిరట. ఇది గాలిలో తిరుగునట. దీనినిచేతితో త్రిప్పనవసరము లేదట.

మాలవ్యాగారి షరతులు

పండిత మదనమోహన మాలవ్యాగారు ప్రస్తుత రాజకీయ పరిస్థితులగూర్చియు, రాజప్రతినిధి ప్రసంగము గూర్చియు. తెలుపుచు గాంధీమహాత్ముడు సూచించిన షరతులు న్యాయమైనవనియు, సత్యాగ్రహోద్యమము న్యాయసమ్మతమైనదనియు, నుడివిరి. భారతప్రతినిధులు రౌండుటేబిల్ సభలో చేరవలయునన్న ప్రభుత్వమువారు కఠిన విధానము పూర్తిగా విరమించవలెననియు, మహాత్ముని వాగ్దానములను నెరవేర్చెదమని వాగ్దాన మొసగవలెననియు! రాజకీయ ఖైదీలను విడువవలయుననియు తెలిపిరి. అపుడు సత్యాగ్రహోద్యమము విరమింపబడునని వాక్రుచ్చిరి.

అమెరికా సానుభూతి

అమెరికా సెనెటునందు భారతదేశ పరిస్థితులగూర్చి దిగువ తీర్మానము మోదింపబడినది:—

వెనుక మనముగూడ జాతీయ స్వాతంత్ర్యమును బడయుటకు ప్రయత్నించియేయుంటిమి. కావున నేడు భారతీయులుగూడ మనపద్ధతి నే అనుకరించుచున్నారు. కావున భారతీయుల న్యాయమైన హక్కులెంతమాత్రమును తగ్గింపబడని పద్ధతి నే అనుకరించుచున్నారు. కావున భారతీయుల న్యాయమైన హక్కు లెంతమాత్రమును తగ్గింపబడని పద్ధతిని భారత స్వాతంత్ర్య సంరంభము శాంతియుతముగా పరిష్కరింపబడుటకు అమెరికా ప్రభుత్వమువారు బ్రిటిషువారిపైని తమకుగల పలుకుబడినంతయు వినియోగించి ప్రయత్నించవలయును.

జపాను లో ఘోరమగు తుఫాను

ఈనెల ౧౯ వ తేది జపానులోని కొన్ని జిల్లాలలో ఘోర తుఫాను వీచెను. ఒకలక్ష ఎన్నుల నాశనముల నష్టము కలిగెను. నాలుగువేల ఇండ్లు నాశనమయ్యెను. ౧౩ వేల ఇండ్లు పాడైనవి. ౨౦ వేల మంది ఇండ్లులేకున్నారు.

మధుర


పోలీసువారి కాల్పులవలన ఇరువురు మరణించిరి: ౧౫ వలంటీరులు వారి నాయకునను అరెస్టు చేయబడిరి ఇద్దరు వలంటీరులలో అరుంకి ఒక సంవత్సరము యీ రెండవవారికి ౬ నెలల కఠినశిక్షయు విధింపబడెను.

పత్రికాధిపతుల అరెస్టు

కలకత్తానగరమునుండ వెలువడు ఆంగ్లేష పత్రికలగు లిబర్టి అడ్వాన్సు సంపాదకులకు కౌన్సిలు పికెటింగ్ గూర్చి వ్రాసినందులకు అరెస్టు వారంటీలు జారిచేయబడినవి. లిబర్టి పత్రికాసంపాదకుడు అరెస్టు చేయబడెను.

దక్షిణాఫ్రికా వలంటీరులు

దక్షిణాఫ్రికానుండి భారతదేశమునందు సత్యాగ్రహము చేయుటకుగాను ౧౧ వలంటీరులు బొంబాయికి వచ్చిరి. వీరిలో ౪ సిక్కులును ౫ హిందువులును ఒకటి ముసల్మానుడును కలరు.



బజారు ధరలు

(ఆయావస్తువుల పక్కవేసినతూకమునిప్ప మిగతావానిదర ఒక పల్లాకని గ్రహించునది పల్లాకు నే ౨ ౧౦.)

(ఆషాఢ బ॥ ౧౩)

---

౧. ధాన్యములు	
నానకరాంబియ్యము	రు ౨౧, ౨౪ ౦ ౦
కాకిపిసోడి ,,	౨౫, ౨౬ ౦ ౦
ఇలాయితిపలుకు	౧౯ ౦ ౦
కేకునన్నలు	౨౩ ౦ ౦
గవుడు	౧౯ ౦ ౦
పిసోడి	౩౨ ౪౦ ౫౦ ౦ ౦
ఆర్కాటు	౨౪ ౦ ౦
రామసాగరాలు	౨౦ ౪ ౦
మక్కగోధుమలు	౧౭ ౦ ౦
జలాలియ	౧౯ ౦ ౦
జొన్నలు తెల్లవి	౧౦ ౪ ౦
,, పచ్చవి	౮ ౪ ౦
ఉలువలు	౯ ౮ ౦
౨. ధాన్యములు పప్పులు	
కందిపప్పు, పెద్దది	రు ౨౨, ౨౨ ౮ ౦
,, చిన్నది	౨౧, ౨౧ ౮ ౦
లంకపప్పు	౧౧ ౪ ౦
మినుములు	౧౬ ౦ ౦
శనగలు	౧౬ ౪ ౦
లంకెలు	౧౩ ౦ ౦
పెసలు	౧౫ ౦ ౦
కందులు	౧౬ ౦ ౦
అలుసందలు	౧౭ ౦ ౦
౩. నూనెవస్తువులు	
నువ్వులు	౨౪ ౦ ౦
ఆమిదం శే ౧౨	౪ ౧౦ ౦
మంచినూనె ,,	౪ ౯ ౦
నెయ్యి సెం ౧	౮౦ ౦ ౦
,, సెం ౨	౪౨ ౦ ౦
వేరుశనగ	౧౩ ౧౪ ౦ ౦
౪. చిల్లరవస్తువులు	
ఉల్లిగడ్డ	౪, ౫ ౦ ౦
కసుపు	౨౨ ౦ ౦
బెల్లము	౨౫, ౩౦ ౦ ౦
చింతపండు	౧౮, ౧౯ ౦ ౦
మెంతులు శే ౬౪కి	౩ ౪ ౦
ధనియాలు సే ౧౬కి	౨ ౪ ౦
ఎల్లిగడ్డ	౨ ౪ ౦
అల్లము	౨ ౦ ౦
కన్నమిర్చి	౫౦, ౬౦ ౦ ౦
చక్కెర ఝంద్రడి	౩౪ ౦ ౦
౫. లోహములు	
వెండి తు ౧౦౦ కి	౫౫ ౮ ౦
బంగారు తు ౧ కి	౨౬ ౪ ౦
పవరన్	౧౬ ౦ ౩
మారకము	౬ ౦ ౦
౬. మారకము	
హాళీ	
కల్దారు	౧౭ ౫ ౦
హుండీ	౧౭ ౫ ౦
నోట్లు	౧౭౫ ౦

వర్ణవ్యవస్థ

వేంకట రాజన్న అవధానిగారు

గత వ్యాసమున జన్మముల్ల వర్ణము కలదనగా లేక వృత్తికర్మముల వల్లనా యను విషయ విమర్శచేయుచు బ్రాహ్మణవర్ణ మెట్లేర్పడినదో జూచి యున్నాము. ఇక ఇతర వర్ణములను గురించి విచారింతము.

క్షత్రియులు

క్షత్రియులనగా క్షేత్రమండలులు ఇంకక్షత్రియులనబడు టకర్హు లెవరో యీ క్రింది ప్రమాణముల వలన తెలియగలదు.

శ్లో॥ శౌర్యం తేజోధృతిర్దాక్ష్యం యుద్ధేచాప్య పలాయనం । దానమీశ్వర భావశ్చక్షాత్రం కర్మస్వభావజం ॥౪౩॥ శ్రీమద్భగవద్గీత అ. ౧౮

అర్థము: శౌర్యము, తేజము, ధైర్యము, దాక్షిణ్యము, యుద్ధమున వెనుకంజవేయ కుండుట, దానము, ఈశ్వర భావము అనునవి క్షత్రియు లనబడు వారికి స్వభావ జనితములు.

శ్లో॥ శస్త్రాస్త్ర హస్తశ్చ భవ్యానః సంగ్రామే సర్వసమ్మఖే ఆరంభే నిర్జితాయేన సవిప్రః క్షత్ర ఉచ్యతే॥ అత్రిస్మృతి

అర్థ: శస్త్రాస్త్రములను ధరించి యుద్ధమునందు శత్రువుల నోడించు విప్రుడు క్షత్రియు డనబడును.

వైశ్యులు

శ్లో॥ కృషిగో రక్ష్యవాణిజ్యం వైశ్యకర్మ స్వభావజం॥ భగవద్గీత అ. ౧౮.

అర్థ: వ్యవసాయము, గోరక్షణము, వాణిజ్యములను నివి వైశ్యులకు స్వభావజ కర్మలు.

శ్లో॥ కృషి కర్మరతోయశ్చగవాంచ పరిపాలకః । వాణిజ్య వ్యవసాయశ్చ సవిప్రో వైశ్య ఉచ్యతే. అత్రిస్మృతి.

అర్థ: వ్యవసాయము చేయువాడును, గవాది పశువుల గాపాడువాడును, వ్యాపారమును జేయువాడును నగు విప్రుడు వైశ్యుడనబడును.

శూద్రులు

శ్లో॥ పరిచర్యాత్మకం కర్మశూద్రస్యాపి స్వభావజం ॥౪౪॥ భగవద్గీత అ. ౧౮.

అర్థము: త్రైవర్ణికుల సేవచేయుట శూద్రుల స్వభావ జనితము.

విద్యా, బల, కృషులను చేయలేనివారు అనగా స్వతంత్రముగా ముఖ్యవృత్తుల నవలంబించుటకు తగిన జ్ఞానములేనివారు శూద్రు లనబడుచున్నారు. పై ప్రమాణముల నన్నిటిని సమాలోచించినచో వర్ణ మనగా పట్టిరి మనియు, అది, జన్మసిద్ధము గాక వైయుక్తికమని యును గుణకర్మ స్వభావము లవలన నేర్పడునదియును తెలిసికొంటిమి.

వర్ణము మారగలదా?

ఇట్లు నిర్ణీత కారణములుగా కల్గిన వర్ణములు మారుట కవకాశ గలదా లేదాయను సంశయము విచారించుచు పూర్వమిట్లే ఒక వర్ణమునుండి వేరొక వర్ణమునకు బోవాలి యుండెనో చూచెదము.

శ్లో॥ శూద్రోబ్రాహ్మణతామేతి బ్రాహ్మణశ్చైతి శూద్రతాం । క్షత్రియాజ్జాతమేవంతు విద్యాద్వైశ్యాత్ తథైవచ ॥ మనుస్మృతి.

శ్లో॥ శూద్రోపి శీలసంపన్నో గుణవాన్ బ్రాహ్మణోభవేత్ బ్రాహ్మణోపి క్రియాహీనః శూద్రాత్ ప్రత్యవరోభవేత్. భారత వ. ప అ ౧౮౦

అర్థము: శూద్రుడొకవేళ శీలసంపన్నుడైన నతడే గుణవంతుడగు బ్రాహ్మణు డగును. బ్రాహ్మణుడు క్రియాహీనుడైన నతడు శూద్రునికన్న హీనుడగును.

అర్థ: శూద్రుడు బ్రాహ్మణత్వమును బ్రాహ్మణుడు శూద్రత్వ మును బొందును. అట్లే క్షత్రియుడు వైశ్యుడు నిట్లే వర్ణము లలోనికి బోవుదురు.

శ్లో॥ ఏభిస్తు కర్మభిర్దేవి శుభైరాచరితైస్తథా । శూద్రో బ్రాహ్మణతాం యాతివైశ్యః క్షత్రియతాం వ్రజేత్॥ మహాభారత అను శాసనిక అ. ౧౪౩

అర్థ: ఇట్టి శుభకర్మల వలన శూద్రుడు బ్రాహ్మణత్వమును వైశ్యుడు క్షత్రియత్వమును బొందును.

పై ప్రమాణముల వల్ల వర్ణము మారవచ్చునని తెలియుచున్నది. ఈ క్రింది వంశక్రమమును బట్టి ఒకే వంశమున నే అనేక వర్ణము లెట్లుండునో గమనింతము.

శ్లో॥ రథీతరస్య భార్యాయాం సరస్వత్యాం పుత్రానజనయత్ శుభాన్ ఋషయః క్షత్రధర్మాణ ... విఖ్యాతా మాంధాతుర్జన ... ధుర్యోపతి రథస్యాపి కంఠ స్తస్యాభవత్ సుతః ॥౧౬౦॥ మేధాతిథిః సుతస్తస్య యస్మాత్ కంఠాయ నాద్విజాః ॥౧౬౧॥ భరతస్తు భరద్వాజం పుత్రం ప్రాప్య తదా బ్రవీత్ ॥౧౬౨॥

వాయు పురాణము అ. ౯౯

అర్థ: వరుని కౌమారుని రథీతరుడు వాడు తనభార్యయగు సరస్వతి వలన ౧౪ క్రతు ... పతి రథుడు ... ధ్రువుడను ముగ్గురు కొడుకులను గోరియును పేర నొక కూతురిని కనెను. ఆగోరీ గర్భమున సుప్రసిద్ధుడగు మాంధాతరాజు పుట్టెను. ఆ ప్రతి రథునికి ధుర్యుడును, ధుర్యునికి కంఠుడును అతనికి మేధాతిథియును అతనికి కంఠాయ ద్విజులును పుట్టిరి. త్రసువుకు మలినుడును అతనికి దుష్యంతుడును దుష్యంతునికి భరతుడును భరతునికి భరద్వాజ ఋషియును జన్మించిరి.

ఇట్లు క్షత్రియ వంశమున బ్రాహ్మణు లుద్భవించుటగాంచుచున్నాము. ఇంతయే గాక నొక్కొక్క వర్ణమునందు బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్రులను చతుర్వర్ణములు పుట్టిరనుటను నూరుకొలది ప్రమాణములు గలవు. విస్తర భీతిచే విరమింపవలసి వచ్చినది. ఎక్కువగ మాడగోరువారు బ్రహ్మశ్రీ శ్రీపాద దామోదర సాతవలేకర్ గారి, ... గ్రంథమును జూడవలెను.

కావున నో భారత దేశీయులారా! ఇక నైనను నీయస్పృశ్యతా పిశాచమునుండి విముక్తులై, సరియగు పూర్వాచారము ల ననుసరింప బ్రార్థించు చున్నాను. మనశాస్త్రము లిట్లు వేనోళ్ల ముక్తకంఠమున వర్ణము గుణకర్మ సిద్ధమని ఘోషించుచుండ కొందరు స్వార్థపరుల దుర్బోధనలకు చెవియొగ్గకుండు దురుగాక! సత్యమైన శాస్త్రమార్గము నవలంబించి విజయము పూర్వాచార పరాయణత్వమును బొందుదురుగాక!

సంధికుదురునా!

జేజే యనుకేకలు శ్రీకృష్ణ జన్మస్థానమునందున్న సమయమున కంపుకు అచ్చటికి వచ్చి మీ కొరకు వచ్చితిని పుట్టెనని పుట్టినట్లు తెచ్చి నేగాని సంధి కుదురదని చెప్పినదిగా కారాగారమున నున్న మహాత్ముని యొద్దకు వెడలి సంధిసూత్రము న్నారు జయకరుల్న మహాశయులు

* * * *

మద్రాసు హోహిని (సర్ సి పి) ఏమియు చెయగని వానివలె ఎవరివారి దేరసాలకేగి రాజీ కుదురుటకు నుంచిచి దేశము లెట్లుండివలెనుయును చున్నదని పలుకుచున్నాడు. బోరీబందరు పత్రికకు వినబడేట్టుగా

* * * *

అక్టోబరు మాసమునుండి భారత శాసన సభయందు ప్రకటనల గావించుచు శాంతి చెకూర్చ సమకట్టుచున్నాడు ఇర్విన్ ప్రభువు అర్డినెంసులద్వారా

* * * *

ఆ శాస్త్రీయ అంపాలనము విరమింపపడ్డ నేగాని దేశమున శాంతి చేకూరదని తెల్పుచున్నాడు ఎమర్సన్ ప్రశ్నవరికి జవాబుగా శాసన సభలో

* * * *

భారత దేశమునకు ఇంగ్లాండునకు మధ్య సంధి కుదురుట ల్లంటె నీవటనాటకాలంటివలెదని ఘమనియులోవెట బాలలోని వార్తయని ఉపన్యసిస్తాడు చర్చిల్ ఇంగ్లాండు ... రామ్ అ భీలో

* * * *

బ్రాహ్మే ముక్కెట్టునంటివారలు పార్లమెంటునుండి వెడలిపోతే నేగాని భారత సమస్య బాగా ఆలోచించి సంధకుదురుట్లో నావచ్చునని గంతులు వేస్తారు. ... కూర్చుట్లో

* * * *

వ్యవహారాలన్నీ ఇట్లా నున్నప్పుడు సంధి సట్టా సంగతి ... బాబు అని అంటాడు

...నర్సింగ్

భారత ప్రభుత్వ ప్రచారము

సంయుక్త రాష్ట్రములయందు అధికారులు దిగువ కరపత్రములు ప్రకటించిరని లీడరు పత్రిక వ్రాయుచున్నది:—

వలంటీరులు—తమ జీవిత కాలములో ఒక పైసనైన సంపాదించని వారు జీవనోపాధికై ప్రయత్నించుచున్నవారి నెట్లు ఆపగల్గుదురు? వారి బహిష్కార బెదరింపులను మీరు త్రోసివేయవలెను. ఈ పిల్లకాయల యొక్కయు, అట్టివారి యొక్కయు, ఆజ్ఞల నిరాకరించుడు. సర్కారువారు మీకు వెనుకనుండి సహాయము చేయుదురు. సర్కారు వారు చట్టము చేసినారు. వలంటీరులు మిమ్ము బెదరించిన, అతని చర్య వకీలుకు తెలియజేయుడు. ఎలంటిరి విధముచేసిన సర్కారు అతనిని శాసన భంగకార మొనర్చెనని తలంచును. సర్కారు ఈ దౌర్జన్యమును ఆపుటకై నిశ్చయించుకొనినారు. మీరు నిజమైన స్వాతంత్ర్యమునకై నిలచెదరా? మీరు పిల్లకాయల చేతను, బద్మాషులచేతను, కోమట్లచేతను. పరిపాలింపనిచ్చెదరా! కాంగ్రెసు స్వాతంత్ర్య మనగా వలంటీరులను లూటీచేయుటయును. బహిష్కార మొనర్చుటయును, మీనుండి ధనము వసూలు చేయుటయును, స్వాతంత్ర్యము. దీనిచేత మీరు సుఖముగా జీవితములు గడపి మిమ్ములనాశన మొనర్చుటకై యున్నారు. సర్కారువారిచే నెట్టి స్వాతంత్రము కలదో మీకు తెలుసును. మీరు దేనిని కోరెదరు? ఎవరు స్వాతంత్ర్యమునకై నిలచి యున్నారు?

విశాఖపట్నం కలెక్టరు ప్రకటన

విశాఖపట్టణము జిల్లా కలెక్టరులును మేజస్ట్రేటులునగు ఏ. జి. బ్లేకుగారు ప్రస్తుత సత్యాగ్రహోద్యమము గూర్చి మూడు ప్రకటనలు గావించి యున్నారు. విదేశవస్త్రముల దుకాణములవద్దను సారాయి దుకాణములవద్దను పికెటింగు చేయబడినచో వెంటనే దుకాణదారులు పోలీసువారికి తెలుపవలయుననియు వారు సహాయము చేయుదురనియు తెలిపి యున్నారు. ఖద్దరుగూర్చిన ప్రకటన దిగువ విధముగ నున్నది.

విదేశవస్త్రములను త్యజించి ఖద్దరు గట్టిన దేశమునకు లాభమగునని కాంగ్రెసువారు చెప్పు వాక్యములు న్యాయము కావు. ఖద్దరు విలువ హెచ్చుగనున్నది. గట్టిగ నుండదు. ఖద్దరు ప్రజలందరికి సరిపోదు. విదేశమునుండి తెప్పించకపోయిన ఖద్దరు ధర ఇంకను హెచ్చి బీదలకు మరింత కష్టమగును. ప్రస్తుతము ఖద్దరని అమ్మబడుచున్నదానిలో కొంత కల్తీ యున్నది. దీనిని జపాను దారములతో నేయుచున్నారు. జపాను దారములతో నేసి శుద్ధ ఖద్దరని హెచ్చునరల కమ్మి వారు ప్రజలను మోసగించుచున్నారు.

విద్యార్థి వేతనములు

హైదరాబాదు రెడ్డి హాస్టలునుండి ఈ సంవత్సరము [1339 ఫసలి అమర్దాదునుండి 1340 ఫసలి తీరు నెలవరకు] క్రింద నుదహరింపబడిన విద్యార్థులకు విద్యార్థి వేతనము లొసగబడినవి.

సంఖ్య	విద్యార్థిపేరు	చదివెడి తరగతి	వేతనము
1	ఎ. బి. వరసారెడ్డి	బి. ఎ సీనియర్	8 0 0
2	రామకిషన్‌రావు	జూనియనర్	15 0 0
3	పి. పెద రాంచంద్రారెడ్డి	యఫ్ యేసీనియర్	6 0 0
4	పి. చిన రాంచంద్రారెడ్డి	బి. యి. (ఇంజనీరింగు	6 0 0
5	యం సదాశివరెడ్డి	బి. ఎ జూనియర్	6 0 0
6	వేంకట రాంరావు	యఫ్ యే సీనియర్	4 0 0
7	యం రాంచంద్రారెడ్డి	యఫ్ యే జూనియరు	6 0 0
8	బి. నరసింహారెడ్డి	డిటో	6 0 0
9	కె. లక్ష్మీకాంత రెడ్డి	డిటో	6 0 0
10	డి. సీతా రెడ్డి	డిటో	6 0 0
11	వి మల్లారెడ్డి	స్కూలు ఫైనల్	12 0 0
11	పి. నాగిరెడ్డి	డిటో	10 0 0
13	టి నారాయణ రెడ్డి	డిటో	6 0 0
14	యస్ రంగారావు	డిటో	6 0 0
15	ముప్పిడి రంగారెడ్డి	ఆయిదవ ఫారం	8 0 0
16	మామిడి కృష్ణారెడ్డి	ఉస్మానియా ప్రి మెట్రిక్	4 0 0
17	బి. రామ చంద్రారెడ్డి	డిటో	10 0 0
18	కె. రంగారావు	డిటో	9 0 0
19	బసువా రెడ్డి	డిటో	6 0 0
20	యం రామచంద్రా రెడ్డి	డిటో	6 0 0
21	పి. రాంరెడ్డి	డిటో	6 0 0
22	ఎ శంకర రెడ్డి	నాల్గవ ఫారము	12 0 0
23	ముద్ద నాగాని రెడ్డి	డిటో	4 0 0
24	ఆర్ రంగారెడ్డి	మూడవ ఫారము	7 0 0
25	యం కేశవ రెడ్డి	డిటో	4 0 0
26	యం నారాయణ రెడ్డి	రెండవ ఫారము	12 0 0
27	పి. గోపాల్ రెడ్డి	సెకండు ఫారము	12 0 0
28	కె. రాం కృష్ణా రెడ్డి	డిటో	6 0 0
29	యం రాం కృష్ణారెడ్డి	ఫస్టు ఫారము	4 0 0
30	రంగా రెడ్డి		12 0 0
31	జి. రాం రెడ్డి		12 0 0
32	పి. నారాయణ రెడ్డి		6 0 0
		మొత్తము	240 0 0

సూచన:—ఇకముందు ఏ విద్యార్థికయినను విద్యార్థి వేతనము ఒసగ బడదు.

పి. నరసింహా రెడ్డి
కార్యదర్శి

మీవస్త్రములను మీరే సిద్ధపరచుకొనుడు

అ. భా. చరఖా సంఘము ప్రకటన

అఖిల భారత చర్ఖాసంఘ కార్యదర్శి దిగువ విషయమును తెలుపుచున్నారు:—

మనదేశముయొక్క ధనము ముడిపదార్థములు ఎగుమతి చేయుటచేతను, తయారైన వస్తువులు దిగుమతి యగుటచేతను, విదేశముల పాలగుచున్నది. మనదేశమునుండి ప్రతిసంవత్సరము ౫౬ కోట్ల ప్రత్తి ఎగుమతి చేయబడుచున్నవి ౬౩ కోట్ల వస్త్రములు దిగుమతి యగుచున్నవి. పై మూలధనము పనిలేని ప్రజలు అల్లలాడుచుండు మనదేశములో యుపయోగింపవచ్చును. ఇదిలేనందున మనదేశమున దారిద్ర్యము వ్యాపించి యున్నది. సగటున ప్రతిమనుజుని ఆదాయము ఒక న్యాయముడు పాయిలు. ఇంగ్లండులో ౨౦ అణాలు అమెరికాలో ౪౦ అణాలు దేశమునందు పండు ప్రత్తి ఇచటనే యుపయోగించిన కోటాను కోట్లు ప్రజలకు పనిదొరకును.

ప్రతిమనుజుడేల నూలు తీయవలయును?

ప్రస్తుతము ఖద్దరు హెచ్చుచున్నది, అయినను ఇది ప్రారంభదశయందే యున్నది. దీనికి ప్రభుత్వ సహాయము మవసరమైయున్నది. ఇండియాలోను విదేశములలోను; పోటి చేయబడుచున్నది. గత పది సంవత్సరములలో యెంతయో వృద్ధి కలిగినను ఇంకను విదేశవస్త్రముల సాపుటకు వేయి రెట్లు వృద్ధి కావలసియున్నది. ఇందుకుగాను ప్రతివ్యక్తి తన వస్త్రములను తానే సిద్ధపరచుకొనవలయును కనుక ప్రతిమను రెండు రాట్నము వడకవలయును.

నూలుదీయు పద్ధతి

రాట్నము వెల రు ౩ నుండి రు ౫ వరకుండును. నూలు బాగుగ నుండుటకు మంచి చర్ఖాయు, కుదురును యవసరము. మేలైన రాట్నము పెద్దదిగాను, కొద్దిగ బరువుగను, గుండ్రముగను, కదురు సాధారణముగ ఆకృతి నుండి రెండు రెట్లు పొడవుగ నుండవలయును. అదిగుడుదారము గట్టిగను ముళ్లులేకను, ఉండవలయును,

తక్లీ

తక్లీ రాట్నముకిన్న చాలకొంచెము ఖర్చగును. దీనిని చేయుటకు ఖర్చేమియుండదు. దీనిపైన మాట్లాడుచును, నడచుచును దారము తీయవచ్చును. తక్లీ సన్నని వెదురుపుల్లకు క్రింద బరువుగల బిళ్లవేసి చేయుదురు దీనిని సాధారణముగ యజ్ఞోపవీతములకై యుపయోగింతురు. తక్లీ ౬ ఇంచుల పొడుగు నుండవలయును;

ప్రత్తి

నూలుతీయుటకు చేతితో ఏకిన ప్రత్తియే మేలైనది మిల్లు ప్రత్తిచే దారము బాగుగరాదు ప్రత్తిని మనము ఏకవచ్చును. పిన్నులు స్పెనిలు లేక ఇతర గుండ్రని దానికి చుట్టి ఏకలు చేయవచ్చును, తక్లీకొరకు జడప్రత్తియు, ఎనిమిది నిత్తులప్రత్తియు శ్రేష్ఠమైనవి.

ప్రతివ్యక్తికి సగటున ౧౬ గజములబట్ట కావలయును. దీనికి రెండుసేర్ల దారము మవసరము. ఒకపౌను ౧౫ నెంబరు దారము ౧౨౬౦ గజము లుండును. నాలుగు పౌనులకు (రెండుసేర్లు) ౫౦౪౦ గజములగును. ఈదారము వడకుటకు గంటకు ౨౦౦ గజముల చొప్పున తీసినను ౨౫౨ గంట లగును. మనము నిత్యము గంట చొప్పున దారముతీసిన సంవత్సరమున కవసరమగు వస్త్రములకు దారము మనమే తీసికొనవచ్చును.

హెచ్చు ఉత్పత్తి

ప్రస్తుతము ఖద్దరు చాల ఉత్పత్తి కావలసియున్నది సన్నదారము తీయుటకు ప్రయత్నించిన తప్పు నూలు తీయ గలుగుదుము. కనుక ప్రస్తుతము ౧౫ లేక ౧౫ నెంబరు దారమునే తీయవలయును.

—



గోలకొండ పత్రిక
మూపు బజారు హైదాబాదు దక్కను.

సంవత్సరము చందా

రు. ౭—౦—౦
అర్ధ ,, ౩—౧౨—౦

విడి పత్రిక ౦—౧—౪

Printed and Published by G. Ramakrishna Reddy at Golkonda Power Press, Hyderabad, Dn. Editor K. Balakrishna Reddy